# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

27/9/1991

శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్
ఛేర్మన్‌గా నియమితులైన
డా॥ బి. సుందరరామిరెడ్డి గారికి
శుభాకాంక్షలు
Rtn.DC హరిబాబు ,సెక్రటరి-రోటరీ క్లబ్, నెల్లూరు.

## రాజీనామాలతో మంత్రుల బ్లాక్‌మెయిల్

రాజకీయాలలో అతిమంచి తనం అసమర్థత క్రింద పరిగణన అవుతుం దనడానికి ఈనాటి ముఖ్యమంత్రి పరిస్థితే ఉదాహరణ. అందర్నీ సర్దుకపోవడం అన్న మాత్రం ఆదారంగా జనార్దన రెడ్డి రాజకీయ వ్యవహార శైలి నడుస్తూంది. ఈమాత్రం రాజశేఖర రెడ్డి విషయం లోనూ వర్తింపజేసి వుంటే పరిస్థితి వేరుగా వుండేది. మంచి స్నేహితుడిని కోల్పోయిన తర్వాత ఆ మార్గం అనుస రించడంలో, అది వికటించి, వ్యతిరేక ఫలితాలను ఇస్తున్నది.

దివాకర రెడ్డి రాజీనామా బెదిరింపు ఈ కోవకు చెందినదే. నీలం సంజీవరెడ్డి సిఫార్సు చీటితో మంత్రి అయిన దివాకర రెడ్డి, అనంతపురం జిల్లాలో పేరుమోసిన వ్యక్తి. ఆయన నియోజక వర్గంలో అసలు ఎన్నికే జరగదు - అంతా రిగ్గింగే. తాడిపత్రి పట్ట ణంలో ఆయన కుటుంబ సభ్యులు రివాల్వర్‌లు చేత పట్టుకొని తిరుగు తారని పేరు. అటువంటి వ్యక్తి రాజకీయాలలో

### రాజధాని రాజకీయం

నైతిక ప్రమాణాం గురించి ధర్మోప న్యాసాలు చేస్తూ, మంత్రి పదవికి రాజీనామ చేస్తానంటున్నాడు. చేసేవాడు, గవర్నరుకి కాగితం పంపితే సరి పోతుంది. కాని ఒట్టొట్టి మాటలలో సి.యం దగ్గర మాత్రం బెదరింపులు చేస్తున్నాడు. చెన్నారెడ్డి వంటివారైతే ఆ క్షణంలోనే రాజీనామా అంగీకరించి వుండేవారు. జనార్దన రెడ్డి అందుకు సాహసించ లేక పోతున్నాడు.

దానితో అందరు మంత్రులకూ అదే అలుసైపోయింది. చెన్నారెడ్డి, రాజశేఖర రెడ్డి వర్గాలకు చెందిన అనేక మంది మంత్రులు ఇదే బ్లాక్ మెయిల్‌కు దిగివున్నారిప్పుడు. అప్పటికీ జానకిరాం సలహా ఇచ్చాడట - ఒక్కడి కాగితం చేతికి తీసుకొని దస్కతు చేసేయమని. అదే జరిగితే ఇంకెవరూ కిక్కురు మనరు. ఎందు వల్లనో ముఖ్యమంత్రి అంత తెంపు చూపలేక పోతున్నాడు.

### విజయ భాస్కరరెడ్డి రంగప్రవేశం?

విజయ భాస్కరరెడ్డి గారు ఢిల్లీ దారిన రాష్ట్ర రాజకీయాల లోకి రావడానికి రంగం సిద్ధం చేసుకుం టున్నారు. కేంద్రంలో మంత్రి పదవి ఆయనకు సంతృప్తి నివ్వడంలేదు. తాను 1982లో కేవలం 3నెలల పాటు మాత్రమే ముఖ్యమంత్రిగా వున్నానని, అందువల్ల తనకు మరొక ఛాన్స్ ఇవ్వడం ధర్మ సమ్మతమని ఆయన వాదన. జనార్ద నరెడ్డితో మంచిగా వున్నట్లు నటిస్తూనే వెనుక నుంచి గోతులు తీస్తున్నాడాయన. రాజశేఖర రెడ్డి కడప నుంచి పార్లమెంట్‌కు

### అతిమంచితనంతో అనర్థాలు

పోటి చేయాలని వత్తిడి తేవడంలో విజయ భాస్కర రెడ్డిది ప్రదాన పాత్ర. ఈ విషయంలో ప్రదాని దగ్గర చాలా మొండి పట్టు పట్టాడాయన. రాజశేఖర రెడ్డిని రాష్ట్ర రాజకీయాల నుంచి తప్పిస్తే, తనకు ప్రతిఘటన వుండదని ఎత్తుగడ.

ఇంకొక ప్రక్క ఢిల్లీలో ఎంపిల దగ్గర జనార్దన రెడ్డి పనితీరు పట్ల వ్యాఖ్యానాలు చేస్తూ, హైదరాబాద్‌కు దారి చూసుకుంటున్నాడు. ముఖ్యమంత్రికి మాత్రం ఆయనంటే గురి - కసాయివాడి మీద నమ్మక మంటే ఇదే!

### ఉపఎన్నికలవరకు ప్రశాంతత

రాష్ట్రంలో అసమ్మతి కార్యకలాపాలకు ఉప ఎన్నికల వరకు విరామం ఇవ్వమని ప్రదాని శ్రీ పి.వి

( కొరవ 10 పేజి లో)

## అపోలో హాస్పిటల్ ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు.

### అక్టోబరు నెల - స్పెషల్ క్లినిక్‌ల వివరాలు

| | | | |
|---|---|---|---|
| 1 | న్యూరాలజీ | ప్రతి శనివారం | డా॥ పార్థసారధి దేవ్ M.D. D.M న్యూరాలజీ అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్ |
| 2. | న్యూరాలజీ/న్యూరోసర్జరీ | 22.10.91 | డా ॥ కు ॥ ప్రీతికాచారి, M.D., D.M, Ph.D MNAMS M.CH అపోలో హాస్పిటల్స్, మద్రాసు |
| 3. | కార్డియో థోరాసిక్ సర్జరీ | 19.10.91 | డా ॥ బి. సీతారామిరెడ్డి M.S., FRCS, M.Ch అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్ |
| 4. | గ్యాస్ట్రో ఎన్ట్రాలజీ | 18.10.91 | డా॥ ప్రభాకర్ పప్పు M.D., D.M, MRCP అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్ |
| 5. | ఇన్ ఫర్టిలిటీ క్లినిక్ | 13.10.91 | డా॥ ఎస్. పాండియన్ M.D., DGO, MNAMS అపోలో హాస్పిటల్స్, మద్రాస్ |
| 6. | యూరాలజీ | 14.10.91 | డా ॥ వి. మురళి M.S., M.Ch అపోలో హాస్పిటల్స్, మద్రాస్ |

వివరాలకు :
విచారణ కార్యాలయం
అపోలో హాస్పిటల్స్, నెల్లూరు.
ఫోన్స్ : 26286, 27915, 27061, 27062

విచారణ వేళలు :
10.00 A.M - 1.00 P.M
4.00 P.M - 6.00 P.M

# క్రిభ్‌కో వైద్యశిబిరం—
## చిత్తశుద్ధివుంటే శాశ్వతోపయోగం!

కేంద్ర ఎరువుల మంత్రి శ్రీ చింతామోహన్ ప్రేరణతో 19వేది నాయుడు పేటలో జరిగిన వైద్యశిబిరం 1900 మంది రోగులకు వైద్యసహాయం అందజేశారు. జిల్లాలో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద వైద్యశిబిరాలలో ఇదొకటౌతుంది. దీనికి పలు ప్రత్యేకతలున్నాయి. ఎరువుల మంత్రిత్వ శాఖకు అనుబంధంగా ఢిల్లీలో 'క్రిభ్‌కో' అనే సంస్థ వుంది. రైతుల సంక్షేమానికి ఉద్దేశించిన సంస్థ ఇది. అయితే ఇటువంటి సంస్థ ఒకటుందని కూడా మనకింతకాలం తెలియదు. వ్యవసాయ మంత్రులందరూ ఉత్తర భారతదేశీయులే కావడంతో, ఇటువంటి సంస్థలన్నింటినీ తమ స్వంత ప్రాంతాలకే పరిమితం చేసుకొంటున్నారు. చింతామోహన్ వాటిని తొలిసారిగా దక్షిణాదికి తరలించే ప్రయత్నం చేస్తున్నారు.

క్రిభ్‌కోలో అపారంగా నిధులున్నాయి. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లనుంచి, గ్రామాలకు వైద్య సదుపాయం వరకు నిధు లందించని సంక్షేమ కార్యక్రమంలేదు. క్రిభ్‌కో ద్వారా సహాయం పొందడానికి కలెక్టర్ శ్రీ కె.రాజా రెండు కోట్ల రూపాయల వ్యయం కాగల సమగ్ర పథకం ఒకటి తయారుచేశారు. అది ఆమోదం పొందవలసివుంది.

క్రిభ్‌కో ద్వారా మొదటిగా అందిన సహాయం ఈ వైద్యశిబిరం. దాదాపు కోటి రూపాయల ఖర్చుకు

**జిల్లా వార్తలు**

సిద్ధపడ్డారు. శిబిరం ఏర్పాట్లు విస్తృతంగా జరిగాయి. వివిధ స్పెషాలిటీల రోగులకు వైద్య సంహాలివ్వడానికి ఒక ప్రత్యేక ఛాంబర్‌లు ఏర్పాటుచేశారు. నెల్లూరు అపోలో ఆస్పత్రి సహకారంతో ఆరుగురు స్పెషలిస్టులను పిలిపించారు. తిరుపతి రూయా ఆస్పత్రినుంచి ఏడుగురు నిపుణులు వచ్చారు. అపోలో ఆస్పత్రి నిర్వాహకులు తమ డాక్టర్లతో పాటుగా - ఎక్స్‌రే యూనిట్, ఇసిజి, సిఎస్‌టి యంత్రాలు, ఇతర వైద్య పరికరాలు తెచ్చారు.

ఆరేడు వందల మంది రోగులు వస్తారని అంచనావేశారట. కాని వారి సంఖ్య 1900 కిచేరింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు1350 మంది రోగులను పరీక్షించారు. ఆర్థోపెడిక్స్, అస్తమాలజీ, డయబెటాలజీ, జనరల్ సర్జరీ, నెఫ్రాలజిలకు సంబంధించిన రోగులను విడిగా పరీక్షించి, వారికి నెల్లూరు అపోలో ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య చికిత్సకు ఏర్పాట్లు చేస్తున్నది క్రిభ్‌కో! వీరికయ్యే మొత్తం ఖర్చును ఆ సంస్థ భరిస్తుందట. పథకం చిత్తశుద్ధితో అమలు చేస్తే, చింతామోహన్ పేరును శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటారు. నాయుడు పేట గ్రామీణులు.

కలెక్టర్ శ్రీ కె.రాజా ఈ శిబిర నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధతీసుకున్నారు. డిఎం అండ్ హెచ్ ఒ డాక్టర్ జనార్దన రావు, అపోలో డాక్టర్లు జె.ఎం.షా, మాయంక్ కుమార్, రంగారావు, వెంకటరత్నం, శ్రీమతి రీనామొహంతి, కుమారి కృష్ణవర్ణని ఈ శిబిరంలో పాల్గొన్నారు.

సరైన వైద్యసదుపాయాలు, ఆరోగ్యం పట్ల అవగాహన లేక పోవడం వల్ల ఈ ప్రాంతంలో నివారించదగిన పలు రోగాలు ప్రజలను బాధిస్తున్నాయని డాక్టర్ల అభిప్రాయం. 130 మంది ఆర్థోపెడిక్ రోగులను పరీక్షిస్తే - పదారేళ్ళ పిల్లలలో 60 మందికి తక్షణ వైద్య సహాయం అవసరమైన స్టేజిలో పోలియోవ్యాధి వుందట.

### సువ్వుల వివరణ

కండ్లేరు మునక భూములలో కొన్నింటిని శిరవజాస్తి మాగాణులుగా ప్రకటించి, అదనపు పరిహారం ఇవ్వజూపడం, తదుపరి పరిణామాలపై జమీన్ రైతు లో ప్రచురించినవార్తకు శాసన సభ్యుడు శ్రీ సువ్వుల వెంకటరత్నం నాయుడు వివరణ ఇచ్చారు.

ఈ భూములు నిజంగా మాగాణులేనని, రెవిన్యూ అధికారులు మెట్ట క్రింద వ్రాశారని , ఇప్పుడు వచ్చినా వరిపైరు సాగుచేసి వుండడం చూడవచ్చునని చెప్పున్నారాయన. ఈ మార్పు కోరిన భూములు తనవి కావంటున్నాడు. జిల్లా జడ్జి ఒకటికి రెండుపార్లు స్వయంగా చూసి, సిఫార్సు చేసినా, రెవిన్యూ అధికారులు సమ్మత తెలుపలేదని, పైసా చెల్లింపు జరగలేదని, దీన్ని పెద్ద రాజకీయ వివాదం చేయడం వల్ల లోక్ అదాలత్ సవే స్పందించి పోయే ప్రమాదం ఏర్పడిందని వెంకటరత్నం నాయుడుగారు ఆరోపిస్తున్నారు.

### ఉదయగిరి రోడ్లకు ప్రత్యేక ఆఫీసు

ఉదయగిరి ప్రాంతంలో రోడ్లు భవనాల శాఖ పనులు త్వరితంగా పూర్తి చేయడానికి ఒక సబ్ డివిజన్ నెలకొల్పారు. ఉదయగిరి , దుత్తలూరు, వింజమూరు మండలాలలో పనులను ఈ ఆఫీసు పర్యవేక్షిస్తుందట.

ఉదయగిరి టౌన్‌లోనే రోడ్లు పరమచండాలంగా వుంటాయి. ఆఫీసు పెట్టినందుకైనా వీటిని బాగుచేస్తారా?

మెయిన్ బజారులో సైడు కాల్వల నిర్మాణం మండలాఫీసు వరకు మాత్రం చేసి, నిలిపివేశారు. కనీసం జూనియర్ కాలేజి వరకైనా కడితే బాగుంటుందని ప్రజల కోర్కె.

### ఉదయగిరి ఆస్పత్రికి లేడీ డాక్టర్ కావాలి!

ఉదయగిరి ఆస్పత్రిలో లేడీ డాక్టర్ లేదు. ఆడవారికి చాలా ఇబ్బందిగా వుంది. మంత్రిగారు తలచుకుంటే ఇదిపెద్ద పనా ? అప్పటికీ, ప్రస్తుత డాక్టర్ శ్రీ ఓబయ్య రాత్రింబవళ్లు పనిచేసి ప్రజలకు ఇబ్బంది కల్గకుండా చూస్తున్నాడట. ఇటువంటి సేవాభావం కల్గిన డాక్టర్లున్నంత కాలం ఆస్పత్రిలో ఏ కొరతలూ ప్రజలను బాధించవు. *



# నిర్మాతల ఆంక్షలకు తారల చిట్కాలు!

నటీనటులను, సాంకేతిక నిపుణులను విమానాలలో తీసుకురావడం, వాళ్ళకు స్టార్ హోటల్స్‌లో బస ఏర్పాటు చేయడం పైగా ఖర్చులకు డబ్బు ఇవ్వడం నిర్మాత పై అదనపు భారం తొలగడమే గాక, వారంతా హైదరాబాద్‌లో స్థిర పడటానికి దోహదం చేస్తుందని కొందరు నిర్మాతలు ఇటీవల హైదరాబాద్‌లో నిర్ణయించుకున్నారు. కాని నటీనటులు, నిర్మాతల కన్నా ఒక ఆకు ఎక్కువే చదివారు. విమానచార్జీలు, స్టార్ హోటల్ ఖర్చులు తమపై అదనపు భారం కాకుండా ఉండేలా తమ పారితోషికాలను కాస్త పెంచమన్నారు.

ఒక పాత్రకు ఫలానా ఆర్టిస్టే కావాలని దర్శక నిర్మాతలు నిర్ణయిస్తే, ఆ ఆర్టిస్టు అడిగినంత పారితోషికం చెల్లించక తప్పదు. ఆ పేరు మోసిన ఆర్టిస్టులు లేకుండా చిత్రాలు తీస్తే బిజినెస్ అవ్వాలికదా! నిర్మాతలు ఇలాంటి ఆంక్షలు ఏది విధించినా తగిన చిట్కాలు తారల వద్ద ఉండనే ఉంటాయి!

## మేనకాగాంధి సలహా

" ఆశయం " చిత్రంలో విజయశాంతి రాజకీయ నాయకురాలు లాంటి పాత్ర ధరిస్తోందన్న విషయం పాఠకులకు విదితమే. ఈ చిత్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ కేంద్ర మంత్రిణి మేనకా గాంధి చాలామితంగా, హితంగా విజయశాంతికి రెండే రెండు సలహాలిచ్చింది. " రాజకీయాలను, రాజకీయవేత్తలను వెకిలిగా చూపించటం ఇటీవల కొన్ని చిత్రాలలో సర్వసాధారణమై పోయింది.. మీ చిత్రంలో అలా చూపించరని విశ్వసిస్తున్నాను. " అంది. " మీ అమూల్యమైన సలహాను తు.చ. తప్పకుండా పాటిస్తాం. ఈ మా చిత్రాన్ని మీరు చూస్తారుగా"! అని భరోసా ఇచ్చింది విజయశాంతి.

## అతి రహస్యంగా " సామ్రాట్ అశోక " ప్రారంభం

బాలకృష్ణ దర్శకత్వం వహిస్తూ అశోకుని పాత్ర ధరిస్తే రామకృష్ణ హార్టి కల్చర్ సినీ స్టూడియోస్ " సమ్రాట్ అశోక " చిత్రానికి అతి గోప్యంగా ప్రారంభోత్సవం జరిగింది. బ్రహ్మర్షి విశ్వామిత్ర చిత్రానికి జరిగినంత హడావిడి, హంగామా జరుగలేదు. ఇద్దరు ముగ్గురు ప్రముఖ నిర్మాతలు తప్ప ఇతరులెవ్వరినీ పిలవలేదు. ఆవరిచిత్రంలో చాణక్య పాత్రను ఎన్.టి.ఆర్ ధరిస్తున్న విషయం కూడా ఆయన మేకప్‌లో సెట్‌కు వచ్చేవరకు చాలామందికి తెలియదు! ప్రతిఆదివారం ఉదయం 9 గంటలకు దూరదర్శన్ నెట్ వర్క్‌లో " చాణుక్య " టెలి సీరియల్ ప్రసారమవుతున్న విషయం ప్రేక్షకులకువిదితమే.

## విజయశాంతి ద్విపాత్రాభినయం

" సిబిఐ ఆఫీసర్‌గా రఫ్‌గా ఉండే పాత్ర ఒకటి. ఇన్‌స్పెక్టర్ ( వినోద్‌కుమార్) భార్యగా సెంటిమెంట్ ఎమోషన్స్‌ను టచ్‌చేసే మధ్యతరగతి గృహిణి పాత్ర మరొకటి." అన్నారు కోడి రామకృష్ణ. ఈయన దర్శకత్వంలో " శత్రువు" అనంతరం సుమంత్ ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రానికి జీ. సత్యమూర్తి కథ, మాటలు రాశారు.

## మోహన్ బాబు వితరణ

తన పేర్లా నిరూపించుకున్న మోహన్ బాబులో క్రమక్రమంగా మంచి మార్పు కనిపిస్తోంది. ఈయన తిరుపతి సమీపంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో ఒక ఆశ్రమ విద్యాసంస్థను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించాడు. ఇక్కడ ఎల్.కె.జి. నుంచి ఇంటర్మీడియెట్ వరకు విద్య గరపబడుతుంది. 20 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఇవ్వబడతాయి.



ఢిల్లీలో సిటిజన్స్ క్లబ్ ప్రకటించిన నేషనల్ సిటిజన్స్ అవార్డును ప్రధానమంత్రి పి.వి నరసింహారావు చేతుల మీదుగా స్వీకరిస్తున్న ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదకుడు తుర్లపాటి కుటుంబరావు. సాహిత్యం, జర్నలిజంలో సేవకు గుర్తుగా ఆయనకి అవార్డు లభించింది.

## "మొండి మొగుడు - చిలిపి పెళ్ళాం"

శ్రీ బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ వారి పై చిత్రంలో సుమన్, విజయశాంతి నాయకానాయికలు. ఈ చిత్రం ప్రారంభోత్సవంలోనే అన్ని ఏరియాలు అమ్ముడు పోయాయి. నిర్మాత : వడ్డే అంజమ్మ. దర్శకత్వం: వై. నాగేశ్వరరావు. అతిరథమహారథ తారాగణంతో హేమాహేమీలు దర్శకత్వం వహించే చిత్రాలే ఈ నాడు పరాజయం పొందుతున్నాయి. కొనుగోలు దారులు ఏ ధైర్యంతో ఎగబడి చిత్రాలు కొంటున్నారో వాళ్ళకే తెలీకుండా ఉంది. ఎ. కోదండరామి రెడ్డి దర్శకత్వంలో విజయశాంతి, వెంకటేశ్‌నాయకా నాయకులుగా టిక్కవరపు సుబ్బరామిరెడ్డి నిర్మించిన " సూర్య" చిత్రం గురించి వచ్చే రిపోర్టులు చూస్తుంటే, చాలా మంది నిర్మాతల గుండెలు గుభేల్ మంటున్నాయి.

## హిందీ చిత్రంలో నాగార్జున, శ్రీదేవి

రాజ్ కుమార్ సంతోష్ దర్శకత్వం వహించే చిత్రంలో నాగార్జున సరసన శ్రీదేవి నాయిక. ఈ చిత్రాన్ని తెలుగులో నిర్మించడానికి ఒక నిర్మాత సన్నాహాలు చేస్తున్నాడు.

# చక్కటిహాస్యవిందు ప్రేమఎంతమధురం

**చిత్రసమీక్ష**
**గ్రిద్దలూరు గోపాలరావు**

చిత్రరంగంలోనేకాదు ఏ రంగంలో నైనా జయాపజయాలు సర్వసామాన్యం. కాని అపజయానికి అతీతంగా ఎదిగినప్పుడే వ్యక్తిలోని గొప్పతనం గుర్తింపుకు వస్తుంది. సినిమా రంగాన్నేతీసుకోండి వరుసగా అపజయాలను చవిచూస్తున్న నటుల్నిగాని, దర్శకుల్నిగాని సినిమా రంగం చిన్నచూపు చూస్తుంది. ప్రేక్షక లోకం వారివైపే చూడదు. దర్శకుడు జంధ్యాల విషయమే చూడండి. కడుపుబ్బా నవ్వించే హాస్యచిత్రాలు నిర్మించడంలో సాటిలేనివాడనిపించుకున్నాడు. కాని ఈ మధ్య వరుసగా ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలు అపజయం పాలయ్యాయి. దానితో దర్శకుడుగా ఆయన బలహీన పడిపోయాడు. దీనికి కారణం ఆయన చిత్రాల్లో హాస్యం పేరున అసహజాలు అతిశయోక్తులు చోటు చేసుకోవటమే. ఒక చిత్రంలోని సంభాషణలుతరువాతి చిత్రాల్లో పునరావృతం కావటంకూడా!

పైనుంచి క్రిందికి పడిన తర్వాత అవిరామ కాలంలో తన పతనానికి కారణాలు కలబెలునుకున్నట్లుంది. ఆత్మపరిశీలన చేసుకున్నట్లుంది! కార్యదీక్షతో కాస్త ఒళ్ళు దగ్గర పెట్టుకొని తన దర్శకత్వంలో "బావా బావా పన్నీరు" చిత్రం రూపొందించాడు. దాంతో తన పాతస్థానాన్ని చేరుకోగలనన్న ఆశా రేఖ అగుపించింది. ఆతర్వాత ఇటీవల విడుదలైన ప్రేమ ఎంతమధురం" చిత్రం హాస్యరసభరితంగా తయారుకావటంతో దర్శకుడుగా జంధ్యాల మరలానిలబడగలిగాడు.

" ప్రేమ ఎంత మధురం " - అన్నపేరు చిత్రం ఆకర్షణ కోసం పెట్టినట్లుగా వుంది. కాని ఈ పేరు చిత్రానికి అతకలేదు. పేరు అతక్కపోయినా చిత్రానికిహాస్యం ముమ్మూర్తులా అతికిపోయింది. ప్రతి పాత్రాహాస్యపాత్ర. ప్రతి సన్నివేశమూ హాస్యమిళితం.ప్రతి సంభాషణాచలోక్తి

( కొరవ 10పేజీ లో)

**ఇల్లు అమ్మబడును**

నెల్లూరు తిప్పరాజువారి వీధి
డోర్ నెం 17/425 గం 22
అంకణముగల స్థలంలో 10
అంకణముల కట్టబడిగల
ఇల్లు అమ్మబడును.
వివరములకు అదే యింట్లో
సంప్రదించండి!

**స్మృత్యంజలి**



మా అబ్బాయి
**గోసు వెంకట సుబ్బారెడ్డి**
పదహారవ వర్ధంతి నీజ్ఞాపకాలను
తలచుకొని నీవులేని ఈలోకం
నుండి నీ ఆత్మశాంతికై చిరకాం
జన్మరాహిత్యంగా నీవు దైవ
సన్నిధిన చిరశాంతితో వుండ
వలెనని అనుక్షణం ప్రార్థిస్తూ
తల్లిదండ్రులు,
జి. రమణారెడ్డి, సుమిత్రమ్మ
రిటైర్డ్ తహసీల్‌దార్.
కుటుంబసభ్యులు

పిలుస్తోంది మంజు – అందరికీ పసందు
పదండి ముందుకు – మంజు విందుకు

న్యూమంజుహోటల్ ఎ.సి
వెజిటేరియన్ మరియు నాన్ వెజిటేరియన్
రాధా థియేటర్ ఎదురుగా
జొన్నల గడ్డ వారి వీధి – నెల్లూరు
మా పసందులు : చికెన్ కబాబ్, చికెన్ సిక్స్టర్

## చిత్రసమీక్ష

(9పేజికొరవ)

నమ్మశక్యం. పైగా ఈ చిత్రం ఒక హాస్యవిందు.

హాస్యచిత్రాల్లో సామాన్యంగా కథకు పెద్దగా ప్రాధాన్యత వుండదు. హాస్యంపైన కసరత్తుసాగుతుంటుంది. ఇందులో నూ అదే జరిగింది.

జంధ్యాల దర్శకత్వంలో అనాయాసంగా దర్శనమిచ్చే అవహాస్యాలు ఇందులో నూ చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఒకటి చెప్పాలి. వినాయకరావు అనే యువకుడు (నరేష్) ఒక ఫ్యాక్టరీ లో చిన్న ఉద్యోగిగా చేరతాడు. అతను చేరిన మరునాటిరోజే ఆఫ్యాక్టరీ యజమాని( రావు) దూరాన వుండే దీపిక అనే అందమైన అమ్మాయిని ( మయూరి) చూసి ఆ అమ్మాయిని ముప్పైరోజుల్లోగా ప్రేమించి పెళ్ళి చేసుకోగలిగితే నీకు మేనేజర్ ఉద్యోగమిస్తానని వినాయకరావుతో చెప్తాడు. అందుకు అంగీకరించి వినాయకరావు రంగంలోకి దిగుతాడు. ఇంతకూ ఆఅమ్మాయి ఎవరో కాదుఆ ఫ్యాక్టరీ మేనేజరుతో పెళ్ళి సంబంధం నిశ్చయం చేసుకున్న అమె. ఇది ఎంతఅసహజం గా వుందో చూడండి.

ఆతర్వాత సాగిన కథలో దీపిక, వినాయకరావును పెళ్ళిచేసుకుంటుంది. ఇలా వినాయకరావు పెళ్ళి ఒక [illegible] ఎన్నోహాస్యసన్నివేశా[illegible] సహజమో, అసహజమో కడుపు చెక్కలయ్యేట్టు నవ్విస్తాయి. ఇదే హాస్యధోరణిలో శివ ( బ్రహ్మానందం), మంగళ భారతి( శిల్ప) , శ్యామసుందర్ ( అచ్యుత్) , భారతి ( వరలక్ష్మి), ఈ రెండు జంటల ప్రేమాయణం కూడా సాగి అందరి పెళ్ళి ఒక్క సారే జరుగుతుంది. దీపిక తండ్రి నారాయణమూర్తి( కోట శ్రీనివాసరావు) . ప్రక్కింటి నారాయణమూర్తి (గొల్లపూడి) వీరిద్దరి పేర్లు ఒకటే కావటంతో ఆ గందరగోళం అదొక హాస్యప్రహసనం వీరిద్దరూ ప్రథమంలో ప్రాణమిత్రులు. మధ్యలో ప్రబలవిరోధులు. దీపిక, వినాయకరావు పెళ్ళిలో ఇద్దరూ మరలా మిత్రులుగా కలిసిపోతారు.

నరేష్, కోట శ్రీనివాసరావు, గొల్లపూడి ,వేలు,రాళ్ళపల్లి, బ్రహ్మానందం వీరంతా హాస్య బ్రహ్మలు. బ్రంహ్మాండంగా హాస్యం కుమ్మరించారు. కొత్తనటి మయూరి పర్వాలేదు.

విద్యాసాగర్ సంగీతంలో సీతారామ శాస్త్రి పాటలు [illegible] బాల్టికెమరాప్రకృతి అందాలను సుందరంగా చూపింది.

## బ్లాక్‌మెయిల్

(మొదటిపేజికొరవ)

నరసింహారావు సూచించాడట. ఈ నెలా ఖరులో అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాత, అక్టోబరు అఖరు వరకు ప్రశాంత పరిస్థితి నెల కొనవచ్చునని రాజకీయ వాతావరణ పరిశోధనా స్థానం అంచనా!

ప్రధాని కడవను కాదని, నంద్యాలను ఎంపిక చేసుకోవడం కూడా అసమ్మతీయులకు ఎదురు దెబ్బగా పరిణమించింది. ఈ విషయంలో తనదే పై చేయి అని నిరూపించుకున్నాడు జనార్ధనరెడ్డి. పులివెందుల నుంచి అసెంబ్లీ లోకి ప్రవేశించి, అసమ్మతికి నేరుగా నాయకత్వం వహించాలన్న రాజశేఖర రెడ్డి ప్రయత్నానికి గండి కొట్టగలిగాడు.

అయితే నంద్యాలతోపాటు జరుగ నున్న శాసన సభ ఉప ఎన్నికలలో విజయం సాధిస్తేనే ముఖ్యమంత్రికి నిజమైన గెలుపు. ఈ ఎన్నిక ఫలితాలు ప్రతికూలిస్తే చాలా ప్రమాదంలో పడతాడు. ముఖ్యమంత్రి పనితీరు పట్ల ప్రజల అభిశంసన అనే నెపంతో ప్రత్యర్థులు, ప్రతిపక్షాలు కూడా రచ్చ లేవదీస్తాయి. అందు వల్ల ఎన్నిక విష యంలో చాలా జాగ్రత్తలు తీసుకోవడం తన స్వంత అస్తిత్వానికి అవసరం.

## మతకలహాలు కావు రాజకీయ హత్యలు !

హైదరాబాద్ పాత బస్తీలో జరుగుతున్న మారణ కాండ మతపరమైనది కాదని కేవలం, రాజకీయ హత్యా కాండ అని అందరి నమ్మకం. అరాచకం లేవదీయడం ద్వారా ప్రభుత్వాన్ని అస్థిరత్వం పాలు చేయడానికి కొందరు సంఘ విద్రోహులు కంకణం కట్టుకొని పనిచేస్తున్నట్లు పోలీసుకు సమాచారం అందింది. ఈ ఘోర కృత్యాలను నివారించడంలో ప్రభుత్వం ఎంత వరకు సఫలీ కృతమౌ తుందో వేచి చూడాలి!

## తాటిచెట్టు

(4పేజికొరవ)

నిండుగా వున్నాయి. ప్రతితాటి చెట్టు 200-300 పండ్ల నిస్తుంది; అవి మొలకెత్తి తేగల రూపంలో వున్నపుడు 18కిలోల వరకు పిండి పదార్థం ఇవ్వగలదని అంచనా. శ్రీలంకలో అయితే ప్రతి తాటి చెట్టు 350 కాయలుతో కాస్తుంది. మనదేశంలో తేగల నుండి ఈపిండి పదార్థం పారిశ్రామికంగా తయారు చేయ గలిగితే ఎంతో ప్రయోజన కరంగా వుంటుంది. 1000 తాటిచెట్ల నుండి 18 వేల నుండి 27 వే: కిలోల పిండి పదార్థం ఉత్పత్తి చేయవచ్చు. ఒక్కొగ్రామంలో 5000 నుండి 8000వేల తాటిచెట్లు వుంటే లేక పెంచగలిగితే రాష్ట్రంలో పిండి పదార్థం ఉత్పత్తి ఎంత భారీగా వుండగలదో, ఊహించు కోవచ్చు. ఈవిధంగా తాటి ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలు పెంపొదించు కోవడానికి ఎగుమతుల ద్వారా లక్షలు కోట్లు విదేశీ మారక ద్రవ్యం గడించు కోడానికి ఎంతో అవకాశం వుంది.

మనదేశంలో కేరళ, తమిళనాడు, కర్నాటక , గుజరాత్ రాష్ట్రాల లోనే గాక బర్మా, థాయిలాండ్, ఇండోనేషియా, కంపూచియా, శ్రీలంక ,మారిషస్ సుడాన్, టాంజానియా , మెడగాస్కర్, నైజీరియా, ఆస్ట్రేలియా, సెనిగల్ వగైర దేశాలలో తాటి చెట్లు విస్తారంగా వున్నాయి. అమెరికాలో హవాయి, దక్షిణ ఫ్లోరిడా రాష్ట్రాలల్లో కూడా తాటిచెట్లు వున్నాయి. వ్యవసాయ పరిశోధనలో తాటిచెట్లు ఎంత నిర్లక్ష్యానికి గురిఅయి వుండేది, పరిశోధన అంశాలు మున్నగు విషయాలను గూర్చి మరువారం.


National నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిట ఎలక్ట్రిక్ - జపాను వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది


Edited, Printed and Published by N.Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books Pvt, Ltd, Nellore